# ఆటు పోటు

## సి. ఆనందారాం

కవరు విప్పింది సుధ. భారతం స్టేండర్డ్ క్రిటికల్ ఎడిషన్' తయారు చెయ్యటంలో పని చెయ్యడానికి ఆర్డరు. వెంటనే సంతోషంతో ఫోను దగ్గరకు పరుగెట్టి రఘు నంబర్ డయల్ చేసింది.

"హలో! రఘూ! భారతం స్టేండర్డ్ ఎడిషన్‌లో పని చెయ్యటానికి నాకు ఆర్డరు వచ్చింది. నీకూ వచ్చింది కదూ! ఈ వేసంగులు ఎలా గడుస్తాయా అనుకున్నాను. భలే ఆఫర్! ఈ వంకతో మనం చక్కగా తంజావూరు వెళ్ళి రావచ్చు – ఇంకా ఆ చుట్టు ప్రక్కల ప్రదేశాలు కూడా చూడచ్చు – రేపటి నుండి యూనివర్శిటీకి వస్తావు కదూ!"

"సారీ! సుధా! ఆర్డరు నాకు రాలేదు అయినా ఉస్మానియా యూనివర్శిటీ వాళ్ళకి వాళ్ళ స్టూడెంట్స్ తెలుగ మీద నమ్మకం తక్కువ. నువ్వు ఆంధ్ర కదా! పైగా థీసిస్ కూడా సబ్‌మిట్ చేశావు, అందుకని నిన్ను సెలెక్ట్ చేసుకున్నారు. నన్నెందుకు సెలెక్ట్ చేసుకుంటారు?

సుధ ప్రాణం చివుక్కుమంది. ఆర్డరు రాకపోవటం ఒకటి–రఘు అలా మాట్లాడటం రెండు – రఘు లైబ్రరీలన్నీ తిరి తనకు పుస్తకాలు సంపాదించి పెట్ట పోతే, తనసలా థీసిస్ వ్రాయగలిగేదా. అనాడంత విశాల హృదయంతో స[illegible] కరించి, ఇప్పుడిలా కాంప్లెక్సెస్ ధ్వ[illegible] చేలా మాట్లాడుతాడేమిటీ?

"ఇద్దరం కలిసి పనిచేద్దామని నన ఊరించి అప్లై చేయించావు. ఇప్పుడిలా త[illegible] కుంటావా?"

"నన్నేం చెయ్యమంటావు?"

"అఫీషియల్‌గా ఆర్డర్ లేకపోతేనే? నాతో రా! నాకు సహాయం చెయ్యి–"

"సారీ సుధా! నాకింకా కొం[illegible] వేరే పనులున్నాయి."

"నీకేదు రఘూ! నేనొక్క దా[illegible] చెయ్యలేను – నువ్వూరా!"

"ఏమీ అనుకోకు సుధా! నేను రాలేను."

"ఎందుకు రాలేవు? రెమ్యూనరేషన్‌లో నీ షేర్ నీకిస్తానులే!"

సుధ నాలుక కరచుకునే లోపల అవతలివైపు నుండి ఫోన్ పెట్టేసిన చప్పుడు వినిపించింది. ఇంక రఘుని పలకరించడం అసాధ్యమని సుధకు తెలుసు. నోరు జారిపోయింది–వెధవ నోరు!

చేతిలో ఆర్డరు కాగితాన్ని కసిగా నలిపేసింది.

"సుధా! భారతం స్టేండర్డ్ ఎడిషన్‌లో పని చెయ్యటానికి నాకు ఆర్డరు వచ్చింది. నీకూ వచ్చింది కదూ!" సంతోషంతో ఉక్కిరిబిక్కిరవుతూ వచ్చాడు సూర్యం.

మూలిగే నక్కమీద తాటిపండు! ఇంక రేపటినుండీ ఈ జిడ్డు సూర్యం బావ తనను వదలడు కాబోలు! కర్మ!

"ప్రొఫెసర్‌గారితో నేను రాలేని చెప్పేస్తాను బావా? నాకు చెయ్యాలని లేదు."

"అదేమిటి సుధా! ఇంతకుముందు ఆయన దగ్గరకెళ్ళి చేస్తానని చెప్పి [illegible]గా ఇట్లాంటి వాటిలో ఆసక్తి చాలా ఉందని కోసి ఇప్పుడు మానేస్తానంటావా? పైగా తంజావూరు చూడాలని ఉందన్నావు కదూ!"

సుధ ఉసూరుమంది. అంతకుముందు చేస్తానని చెప్తే మాత్రమేం? ఇప్పుడారోగ్యం బాగులేదని వంకపెట్టి మానేయ్యకూడదూ? తనవర్క్ మిగిలిన వాళ్ళు పంచుకుంటారు.

ఎందుకు మానేయ్యాలి? అంతగా బ్రతిమాలినా, రానని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పిన అతనికోసం తను మానెయ్యాలా?

మానెయ్యదు. అతను రాకపోతే తనకేం నష్టంలేదు—తనొక్కతే తంజావూరు వెళ్ళగలదు. మానెయ్యనీ.

అంతే! అసలెప్పుడూ అతనికి తనంటే నిర్లక్ష్యమే! సిగ్గులేక ప్రాకులాడే తనను తను తిట్టుకోవాలి.

అతి సామాన్య విషయంగా త్రోసిపారెయ్యాలనుకుంటున్న కొద్దీ, మళ్ళీ మళ్ళీ ముల్లులా గుచ్చుకొంటూ మనసును సలిపేస్తూంది. రఘు రాకపోవటం, తను రెమ్యూనరేషన్ ప్రసక్తి తేవటం–

మనసు పనిమీద నిలవక తప్పులు దొర్లిపోతున్నాయి. చచ్చినట్లు మళ్ళీ మొదటి నుండీ చూడవలసి వస్తోంది విసుగ్గా ఉంది.

తంజావూర ప్రయాణానికి సూర్యం ఉత్సాహంగా సామాన్లు సర్దేస్తున్నాడు. సుధకు వెళ్ళాలని లేదు. మానలేదు. చివరకు బయలు దేరింది.

ఉదయం గం. 10–30 మొదలు సాయంత్రం గం. [illegible]–30 వరకూ లైబ్రరీలో పని.

ఆ తాటాకుల పుస్తకాల అక్షరాలలో మధ్య మధ్య రఘు కనిపిస్తున్నాడు. తెలిసి తెలిసి డబ్బు విషయం ప్రస్తావించినందుకు అంతరాత్మ గగ్గోలు పెట్టేస్తూంది. తప్పులు దొర్లిపోతున్నాయి. పని చెయ్యలేక పోతూంది. ఒక్క వారం రోజులు ఓపిక పట్టిన సుధ నిలవలేక పోయింది.

"బావా! నేనింక చెయ్యలేను. నేను వెళ్ళిపోతాను."

సూర్యం వెల తెల పోయాడు.

"అదేమిటి సుధా! ఇలా మధ్యలో వెళ్ళిపోతే ఎలా?"

"ఏమో! నా కోపిక లేదు. నా తరం

"కాదు. నా వర్క్ కూడా నువ్వే చూడరాదూ! నీకు పుణ్యం ఉంటుంది."

"అలాగే! నాదీ, నీదీ నేనే చేస్తాను. నువ్వు విశ్రాంతి తీసుకో!"

"హైదరాబాద్ వెళ్ళిపోతాను."

సూర్యం దిగాలు పడ్డాడు.

"ఇక్కడే ఉండి విశ్రాంతి తీసుకోరాదా సుధా!"

సుధ సూర్యం ముఖంలోకి సూటిగా చూసింది. "రఘుతో కలిసి పని చెయ్యాలనుకున్నాను. రఘు రాలేదు. ఇక ఈ పనిలో నే నుండలేను. వెళ్ళిపోతాను."

సూర్యం తల వంచుకున్నాడు. బాధతో అతని పెదవులు కొద్దిగా వణికాయి.

"ఏం బావా! నా 'పర్వాలు' కూడా చూసి పెట్టవూ?"

"నీ ఆజ్ఞ ఏనాడు కాదనగలిగాను సుధా!"

"నువ్వు చాలా మంచివాడివి బావా! నా రెన్యూమరేషన్ కూడా నువ్వే తీసేసుకో!"

"ఎంత ఘోరంగా మాట్లాడుతున్నావు సుధా! డబ్బుకోసం నేను నీకు సాయం చేస్తానా?"

"సరేలే! ఎందుకో ఒకందుకు—మొత్తానికి నువ్వే చూసుకో! నేను పోతాను."

"నేను స్టేషన్‌కి వస్తాన."

"అక్కర్లేదు బావా! అందులో ఇప్పుడు నీకు బోలెడు పని పెట్టానా. టైమ్ వేస్ట్ చేసుకోకు. నేను వెళ్ళగలనులే!"

"వెళ్ళి తీరాలా సుధా?"

"నేను ఉండలేను బావా! జాగ్రత్త! పరాకుగా చూడకు — తప్పులొస్తాయి."

ఆ రోజే బయలుదేరి హైదరాబాద్ వచ్చేసింది సుధ. ఆశ్చర్యపోయిన మేనత్తకు ఏదో! కుంటి సాకు చెప్పి ఏవేవో క్షమాపణ వాక్యాలు వల్లించుకుంటూ రఘు ఇంటికి వచ్చింది. రఘు లేడు. ఎందుకో బెజవాడ వెళ్ళాడుట.

ఒళ్ళు మండింది. తనతో తంజావూరు రావటానికి ఈయనగారికి పనులడ్డొచ్చాయి. ఇప్పుడు బెజవాడ వెళ్ళడానికి ఏ పనులూ అడ్డురాలేదు. ఛీ! ఛీ! ఇంక అసలు అతనిని తలవకూడదు. అతనితో మాట్లాడకూడదు. అసలతనికీ తనకూ ఏ సంబంధమూ లేదు.

రోజులు యుగాల్లా గడుస్తున్నాయి.

పదిహేను యుగాలు భారంగా దొర్లిపోయాయి.

రోజు రఘు తమ్ముడు సుధకు చిన్న చీటీ తెచ్చి ఇచ్చాడు.

"నువ్వు వచ్చావని తెలిసింది. నేనివాళే వస్తున్నాను. సాయంత్రం పబ్లిక్ గార్డెన్స్‌కి రా!

రఘు —"

దస్తూరి చూడగానే, అంత క్రితం ఎన్నో రోజులుగా మనసును చిరాకు పెడుతున్న మబ్బులన్నీ చెదిరిపోయాయి సుధకు. ఆ కాసిని అక్షరాలవైపు అలా చూస్తూ ఎంతసేపు కూర్చుంది. ఆ చిన్న కాగితం ముక్కను హృదయానికి హత్తుకుంది. గిలిగింతలు పెట్టినట్లయింది.



పబ్లిక్ గార్డెన్ దగ్గర రిక్షా దిగి లోపలికు నడుస్తూంటే అడుగులు తడబడ్డాయి సుధకు. లోపల లాన్‌లో కూర్చున్న రఘును చూస్తూ ఆగిపోయింది.

"రా సుధా!"

మామూలుగా అన్నాడు రఘు. వెళ్ళి కూర్చుంది.

"ఎలా ఉంది తంజావూరు?"

తంజావూరు పేరెత్తగానే గతమంతా కళ్ళముందు తిరిగింది. తనతో తంజావూరు రాకపోవటం — పైగా బెజవాడ వెళ్ళి రావటం మనసులో మంటలు లేచాయి.

"చాలా బాగుంది పాపం, మా బావ నాకు చాలా సహాయం చేశాడు. తన పని కూడా మానుకుని నాది చేసి పెట్టాడు. అందుకే త్వరగా తెమిలింది."

"పోనీలే! ఎవరో ఒకరు సాయం చేశారు గదా! సంతోషంగా ఉంది."

హాయిగా నవ్వుతూ అన్నాడు రఘు.

ఆ నవ్వు చూస్తున్నకొద్దీ సుధకు మండిపోయింది. తను బావ సంగతి చెప్పింది అతను నవ్వాలనా?

"అంతదూరం వెళ్ళినదానివి శ్రీరంగం, మధుర అవన్నీ చూసి రాకపోయావా? తొందరపడి వచ్చావేం?"

ఏడుపొచ్చేస్తూంది సుధకు. తను తొందరపడి వచ్చిందిట! అంటే తన రాక కోసం ఇక్కడెవరూ ఎదురు చూడటం లేదని అర్థం.

"తొందరపడి ఏం రాలేదు. అన్నీ చూసే వచ్చాను. మా బావా నేనూ కలిసి వెళ్ళాం. ఎంత సరదాగా ఉందని? భలే హాయిగా గడిచి పోయాయిలే రోజులు!"

"గుడ్! ఏయే ఊళ్ళకు వెళ్ళావ్?"

"శ్రీరంగం, మధుర—ఇంకా అన్నీ—"

"నిజంగానా? మధురలో ఏమిటేమిటి చూశావ్? ఎలా ఉన్నాయ్?"

ఉత్సాహంగా అడిగాడు రఘు.

సుధకు కన్నీళ్ళాపుకోవటం కష్టమయిపోతోంది. చివాలున లేచింది.

"ఇప్పుడు నాకు టైం లేదు. ఇంకా ఆ భారతం పని కొంచెం మిగిలింది — చూసుకోవాలి. ఇంకోసారి మాట్లాడతాను."

"ఇంకా పని మిగిలిపోయిందా? అయితే త్వరగా వెళ్ళు. నీ పనయ్యాకే మాట్లాడుకోవచ్చులే!"

రిక్షాలో కూర్చున్నాక సుధ కన్నీళ్ళకు ఆనకట్ట తెగిపోయింది. రోడ్డన్న సంగతి కూడా మర్చిపోయింది.

ఎంతకూ సుధ భోజనానికి రాకపోయేసరికి వర్ధనమ్మ కంగారు పడిపోయింది.

"సుధా! ఇంకా భోజనం చెయ్యలేదేమిటీ? రా! వడ్డించేస్తాను."

"నాకు ఆకలిగా లేదు. నేను తినను.

"అదేమిటీ? ఛీ! అలా ఉండకూడదు, ఎంతో కొంత ఆకలియున్నంత తిను. లే!"

"నా ఇష్టం! నేను తినను. ఛీ వెధవ బ్రతుకు. ఒక్కపూట అన్నం మానెయ్యడానికి కూడా స్వాతంత్ర్యం లేదు. ఇలాంటి బ్రతుకు బ్రతకపోతేనేం?" వెక్కి వెక్కి ఏడ్చిందిసుధ. వర్ధనమ్మ నిర్ఘాంతపోయింది. మారు మాట్లాడక వెళ్ళిపోయింది. పనంతా అయిపోయాక పడుకోబోయే ముందు సుధ దగ్గరకొచ్చింది.

"సుధా! బోలెడన్నం మిగిలిపోయింది. పనిమనిషి కిచ్చేశాను. నేను పడుకుంటున్నాను."

ఆకలితో సుధకడుపు మాడిపోతోంది.

"అంతే! నేను తిన్నా తినకపోయినా ఎవరికీ అక్కర్లేదు. అసలు నేనంటే ఎవరికీ ప్రేమలేదు"

మరిచిపోయిన ఏడుపు మళ్ళీ మొదలు పెట్టింది సుధ — వర్ధనమ్మకు మతి తోచలేదు. ఏమైనా "గాలే" మోనని భయపడింది. అంతలోనే తన మేనగోడలు దగ్గరికి రావటానికి "గాలి"కి గుండె చెరువా అనుకొని సమాధాన పడింది.

"ఆకలి లేదన్నావని పాలుకూడా తోడు పెట్టేశాను. పని మనిషి కిద్దామని మజ్జిగలో నీళ్ళుపోసి దాచాను. ఇయ్యమంటావా?"

"ఇయ్యమంటావా? — అని అడుగ వద్దంటే. పని మనిషికిచ్చుకోవచ్చు—"

వర్ధనమ్మ గబగబ వంటింట్లోకి వెళ్ళి గ్లాసుతో మజ్జిగ తెచ్చి సుధ ముందు పెట్టి అక్కడ ఒక్కక్షణం కూడా నిలబడకుండా వెళ్ళిపోయింది.

ఏడ్చి ఏడ్చి దాహంతో నోరెండుకుపోతున్న సుధ ఆ నీళ్ళ మజ్జిగ తాగి పక్కమీద సరిగా వేసుకోకుండా పడుకుంది.

రెండు రోజులు అతి నీరసంగా దొర్లిపోయాయి. టెలిఫోన్ గణగణ మ్రోగింది. ఒక్క అంగలో ఫోన్ అందుకుంది సుధ. ఆమె అంతరాంతరాలలో ఆశ ఫలించింది. మాట్లాడుతున్నది రఘు.

"ది స్ట్రేంజ్ బెడ్ ఫెలోస్" చూద్దామనుకున్నావు గదూ! ఇవాళ ఫస్ట్ షోకి టికెట్స్ రిజర్వ్ చేసేశాను. తిన్నగా ట్రివోలికిరా! అక్కడే వుంటాను."

ఒక్క క్షణం ఉత్సాహంతో మనసు



గంతులు వేసింది. వచ్చేస్తున్నానని చెప్పెయ్యబోయింది — మళ్ళీ రఘు గొంతు "అన్నట్లు భారతం పనిఅయిపోయింది కదూ!"

మానుతున్న పుండు రేగింది. తను తంజావూరు రమ్మని ఎంత ప్రాధేయపడినా, నిష్కర్షగా రాననగలిగాడు. తన నడగకుండానే సినిమాకి టికెట్స్ రిజర్వ్ చేసేశాడు. అతను రమ్మనగానే తను తప్పక వస్తుందని అతని గట్టి నమ్మకం, అంతలోకువ తనంటే—

"సారీ రఘూ! నేను రాలేను —"

"అదేం? ఇంకా నీ పని పూర్తి కాలేదా?"

"ఎప్పుడో అయిపోయింది—"

"మరి రాకపోవటం దేనికి?"

"అంతే! నాకు రావాలని లేదు— నేను రాకపోతేనేం? టికెట్స్ రిజర్వ్ చేసుకున్నావుగా, నువ్వొళ్ళు. కంపెనీకి నేను కాకపోతే మరొకరు—"

"సరేలే!—"

ఫోన్ పెట్టేశాడు. ఎంతబడాయి?

రమ్మని బ్రతిమాల లేదు. రాక తప్పదని నిర్బంధించ లేదు– "సరేలే" అని పెట్టేశాడు. పోనీ, తనకేనా అంత సొరుష్యం లేనిది? తనకూ అతనంటే లక్ష్యం లేదు–

గడియారం ముళ్ళు ఒకదాని నొకటి తరుముకుంటూ పరుగెడుతున్నాయి. సుధకే అర్థంకాని ఏవేవో ఆలోచనలు సుధ మనసులో సుడిగుండాలు తిప్పేస్తున్నాయి.

ఏం చెయ్యకుండా ఉండలేదు——

ఏం చెయ్యాలో తోచదు——

సుధకు తెలియకుండానే సుధ కళ్ళు గడియారాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తున్నాయి –నాలుగయింది – సుధ మనసులో ఒక చక్కని ఆలోచన మెరిసింది. వెంటనే ఫోన్లో మాలతిని పిలిచింది.

"మాలతీ! వెంటనే మా యింటికి రా! ఇద్దరం సినిమాకి పోదాం."

"ఇదిచాలా బాగుంది–ముందు అనుకోకుండా పిలుస్తున్న పాటున రమ్మంటే ఎలా రాగలను? నాకు బోలెడు పనులున్నాయి."

"వెధవ సాకులు చెప్పక వెంటనే వస్తావా? లేక పోతే నన్నామూర్తితో కలిసి పొమ్మంటావా?"

"వద్దొద్దు! ఎంత ముద్దుగా ఉంది? వస్తున్నానుఉండు. సినిమాకి కాదు, నిన్ను మెంటల్ హాస్పిటల్‌కి తీసికెళ్ళడానికి–"

"నువ్వు చెప్పిందానికీ, నేను చెప్పిందానికి పెద్ద భేదం లేదులే. రా!"

"కొంపతీసి తెలుగు సినిమాకా?"

"కాదు. ది స్ట్రేంజ్ బెడ్ ఫెలోస్–"

"ఆ పేరు ముందే చెప్పక పోయావా? వస్తానులే!"

ఇంక ఆలస్యం చెయ్యకుండా సుధ అలంకరణ ప్రారంభించింది. ప్రత్యేకం చార్మినార్ దగ్గిర వెండి పువ్వులు కుట్టించిన తెల్లని ఫుల్ వాయిల్ చీర కట్టుకుంది. చికెన్ వర్క్ చేసిన తెల్లని ఫుల్ వాయిల్ జాకెట్ వేసుకుంది. లాడ్ బజార్ అంతాగాలించికొనుక్కున్న తెల్లని గాజులు తొడుక్కుంది. సన్నముత్యాల గొలుసు లాకెట్ గుండెల మధ్యకి పడేలా సర్దుకుంది. జంటగా ఉన్న రెండు లిల్లీలు జడలో పక్కకు గుచ్చుకుంది. అంతలో మాలతికూడా వచ్చేసరికి తెల్లని చెప్పులు కూడా వేసుకుని బయలుదేరింది.

మాలతి సుధను చూసి నవ్వుతూ "నాతో వస్తున్నప్పుడు ఇంత అలంకరణ దేనికి?" అంది.

"నువ్వు చూసి ఈర్ష్య పడటానికి కాకపోతే, నా మంచి చీరెలెందుకు" తన చీరను సగర్వంగా చూసుకుంటూ అంది సుధ.

"బాగుందా?"

"ఈర్ష్య పడుతున్నావుగా. ఏడిసినట్టుంది. పదపద చాలా రష్ ఉంటుంది. టికెట్స్ దొరుకుతాయో లేదో?"

"టికెట్స్ కొనటం దేనికి?"

"అదేమిటీ ... రిజర్వ్ చేయించా...?"

"లేదులే! ఏదో పరాకున అన్నాను" సుధ—

హాలులో అడుగు పెట్టిం దగ్గర్నుంచీ సుధ కళ్ళు హాలంతా వెతికేస్తున్నాయి. తనలా అందర్నీ పరిశీలిస్తూంటే, అవతలి వాళ్ళు ఏమైనా అనుకోవచ్చనే ఇంగితం అసలు లేకుండా పోయింది. సినిమా ప్రారంభమయినా సుధ కళ్ళు వెతకటం మానలేదు. మాలతికి విసుగొచ్చింది.

"నా ప్రాణాలు తీసి ఇక్కడకు రప్పించి దిక్కులు చూస్తావేం?"

"దిక్కులు కాదు. హాలు – కాదు – మనుష్యులు – కాదు – సినిమా."

"నీ తలకాయ. ఇంటర్వెల్ కావస్తోంది. ఇప్పుడెవరూ రారు. అనవసరంగా శ్రమపడకు."

సుధ నీరసంగా సీట్‌కి జేర్లబడింది. అసలు కళ్ళు సినిమా చూస్తున్నాయి. మనసుకి మాత్రం ఏదీ బోధపడటంలేదు. సినిమా పూర్తయి బయటకు వచ్చేస్తూంటే, రఘు చెల్లెలు హేమలత కనపడేసరికి బ్రేక్ వేసినట్లు ఆగిపోయింది సుధ.

"మీరూ వచ్చారా?" అంది.

"అవును. అనుకోకుండా వచ్చాను. అన్నయ్య ఎవరితోనే వెళ్దామని టికెట్స్ రిజర్వ్ చేయించుకున్నాడు ఎందుకనో వెళ్ళలేదు. టికెట్స్ వృధా అవుతాయని నన్నూ, శకుంతలనూ వెళ్ళమన్నాడు–

సుధముఖం తెల్లగా పాలిపోయింది.

హేమ మాటలనూ, పాలిపోయిన ఉమముఖాన్నీ కలిపిచూసుకున్నమాలతికి అంతవరకూ అర్థంకాని సుధ ప్రవర్తన అర్థమయిపోయింది. వంట్లో జీవం నశించినట్టు ఈడ్పుగా అడుగులు వేస్తున్న సుధను చూస్తే ఒక్క క్షణం జాలి కలిగింది. సున్నాలా ముడుచుకున్న సుధ పెదవులు ముచ్చటగా అనిపించాయి. ఆ బుంగమూతిని మరి కాస్త పెద్దదిచేసి చూడుకోవాలనిపించింది మాలతికి. "ఇవాళ ఎంత అందంగా ఉన్నావు సుధా! బ్యూటీ ఇన్ వైట్! అరె! ఈ తెల్ల చెప్పులు ఎక్కడ సంపాదించావే? ఈ అకేషన్‌కోసం ప్రత్యేకం ఆర్డరిచ్చి చేయించావా?"

సుధ కోపంగా చెప్పు కాలితో నేలను తన్నింది,

ఆ శబ్దం మాలతికి హుషారు నిచ్చింది.

"నీ తలలో లిల్లీలు జంటగా ఎంత బాగున్నాయో? ఏం సువాసన వీటిది? స్థిరచిత్తుడి మనసులా మెత్తగా, వెఱ్ఱిపిల్ల ప్రేమలా ఘాటుగా–"

సుధ తన తలలో లిల్లీలుతీసి మాలతీ మీదకు విసిరికొట్టింది –

"అదేమిటి సుధా! ఇంకెవరూ లేరని నాతోనే సరస మాడుతున్నావా?"

"ఏయ్ టాక్సీ!"

అటుపోతున్న ఖాళీటాక్సీని కేకేసింది సుధ. లోపలికెళ్ళి కూర్చుని తలుపేసేసుకుంది.

'నేనూ ?' మాలతి అడిగింది.

'నువ్వు రావద్దు. నేను ఒక్కర్తి వెళతాను.'

'ఎక్కడికి ?'

'నరకానికి !'

'అక్కడికి నువ్వు ప్రత్యేకం వెళ్ళటు దేనికి ? నువ్వు ఎక్కడుంటే అక్క... ఉంటుందిగా !'

తలుపుతోసి బలవంతంగా సుధని వక్కకు తోసి టాక్సీలో కూర్చుం... మాలతి. కొన్ని సెకన్లయినా గడ... కుండానే మాలతి ఒళ్ళో వాలిపోం... ఏడవటం మొదలు పెట్టింది సుధ. ఏడే... వాళ్ళ కేమోగాని, ప్రక్కనున్న వాళ్ళ... మరీ బాధ. ఏడ్చే వాళ్ళతో ఏడవలేక... వాళ్ళ ఏడుపు చూసి నవ్వలేక, నాన... ఏడుపూ ఏడవాలి. ఈ బాధంతా ప... లేని మాలతి తన గద్వాల్ చీర పాడ... తున్నా సహించి సుధను కరువుతీరా... ఏడవ నిచ్చేసింది. మధ్య మధ్య ఓదార్చే... వాళ్ళు లేకపోవటంతో సుధ కడివెడ... దుఃఖమూ గబగబ పదిహేను ని... షాల్లో పూర్తయి, సుఖంగా కళ్ళు తు... చేసుకుంది.

ఆ రాత్రి తనను ముసురుకోబోయే... ఆలోచనలకు భయపడి, రెండు స్లీపింగ్ టాబ్లెట్స్ మింగేసింది సుధ.

టైమెంతయిందో తెలియదు. ఎం... కిటికీలోంచి లోపలకు వస్తోంది. సుధక... మెలకువ వచ్చింది. లేవాలని లేదు. లేవటం—ముఖం కడుక్కోవటం – కాఫీ త్రాగటం—ఈ పనులన్నీ రోజూ చేస్తూ... ఉంది. ఒక్కరోజు చెయ్యక పోతేనేం ఏ పనీ చెయ్యకుండా, అసలు లే... కుండా ఇలా పడుకుని ఉండిపోతే ?—

ప్రశాంతమైన ఉదయంలా ప్రశాం... తంగా ఉన్న సుధ మనసులోకి రఘ... నవ్వుతూ వచ్చాడు.

రఘు మంచివాడు. చాలా చాల... మంచివాడు. అతనికి నిజంగానే ప... ఉండి తంజావూరు రాలేదేమో ? అ... లతని మాటలలో తనకు అపనమ్మక... ఎందుకు కలగాలి ? తన మనసు అం... క్షుద్రమైనది గనుక – అసలు స్నేహ... మంటే ఏమిటో తనకు తెలియద... గనుక—

నీ పాక్కరణంగా రెస్యూమరేషన్ ప్రసక్తి తెచ్చి అతని నోరు కట్టేసింది.

పైగా, సహాయం చేస్తానని అననం దుకు నేరారోపణ చెయ్యడానికి సిద్ధపడింది –

తన కిష్టం గనుకనే సినిమాకు పిలిస్తే రానని అనగలిగింది.

అతను మానేసినా తను వెళ్ళగలిగింది.

తను సినిమాకు వచ్చిన సంగతి అతనికి తప్పక తెలుస్తుంది.

ఏమను కుంటాడు ? ఎలా

అతని ముఖం చూడటం ?

చూడకుండా ఎలా ఉండటం?

ఏంచెయ్యాలిప్పుడు ?

'ప్రాణ ప్రియా ! నా అపరాధ శతంబులు మన్నింపుము' అని అమాంతం కాళ్ళమీద పడితే ?–

భలే సీను ! ఆ సమయంలో మంచి రాగంలో ఒక పద్యం కూడా ఉంటే, ఇంకా రక్తి కడుతుంది. కానీ అదంతా, నాటకాల్లోనే బాగుంటుంది. నిజజీవితంలో పరమ ఘోరంగా ఉంటుంది. నాటకాల్లో జీవితాన్ని చూపిస్తే చాలా బాగుంటుంది కానీ, జీవితాన్ని నాటకంగామార్చేస్తే అసహ్యంగా ఉండదూ? అదంతా లాభం లేదు.

ఎవరో తలుపు కొడుతున్నారు. సుధ లేవలేదు. తలుపు తియ్యలేదు.

'సుధా !... సుధా !' — గట్టిగాఅరుస్తోంది వర్ధనమ్మ. సుధ లేవలేదు. ఎంతకూ తను లేవకపోతే, ఏం జరుగుతుంది ? అందరూ ఆత్మహత్య చేసుకుందేమోనని భయపడ్తారు. పోలీసులొస్తారు. రఘుకు కూడా ఈ సంగతి తెలుస్తుంది – తన కోసం వస్తాడు. కానీ, అప్పుడు తను నిజంగానే చచ్చిపోవాలి. బ్రతకటం తనకు చేతకావటంలేదు. పోనీ, చచ్చిపోతే ? అసలు చావంటే ఏమిటీ ? ఎలా ఉంటుందీ ?

'ఓ సుధా ! తలుపుతెరు నీకు ఫోన్ కాల్ వచ్చింది. రఘుట—'

మానసికంగా మరణయాతన అనుభవిస్తున్న సుధ చెంగున మంచంమీద నుంచి దూకి గభాలున తలుపు తెరిచి అడ్డుగా నిల్చున్న వర్ధనమ్మను విసురుగా ప్రక్కకు తోసి ఫోన్ దగ్గరకు పరుగెట్టింది.

'రఘూ !'

భాషలో ఉన్న పదజాలాన్నంతా ఉపయోగించి కూడా చెప్పలేని తన మనోభావాన్నంతా తనకు తెలియకుండానే, ఆ రెండక్షరాలలో యిమిడ్చేయ గలిగింది సుధ.

'ఆ ! నేనే ! సాయంత్రం పబ్లిక్ గార్డెన్స్‌కి రా !'

'వచ్చేసాను రఘూ ! ఎన్నింటికి ? అయిదింటికా ? నాలుగున్నరకే వచ్చేస్తాను. నేనూ నీకు బోలెడు చెప్పాలి. అసలేం జరిగిందంటే...'

'హుష్ ! అన్నీ అక్కడే !...'

ఫోన్ పెట్టేశాడు రఘు. మృదువుగా ఆజ్ఞాపిస్తున్నట్లు ఉంది రఘు స్వరం.

అలాగే ఉండాలి. అలా ఉంటుంది గనుకే అతనంటే తన కింత 'పిచ్చి'.

స్త్రీ ఎప్పుడూ తన పురుషుడు తనను పరిపాలించాలనే కోరుకుంటుంది. అదే ప్రకృతి సహజం.

పబ్లిక్ గార్డెన్స్ గేటు దగ్గరే కలిసాడు రఘు. అతని చిరునవ్వులో గార్డెన్స్ కళకళ లాడినట్లనిపించింది సుధకు—కూర్చున్నారు.

'సినిమా ఎలా ఉంది ?' రఘు అడిగాడు.

ఎదురుగా అతని ముఖంవంక చూసింది సుధ. అతని ముఖం కోపంగా లేదు. కళ్ళు నవ్వుతున్నాయి. సుధ తేలిగ్గా ఊపిరి పీల్చుకుంది.

'రాని నువ్వు ఎంత చూడగలిగావో, వెళ్ళిన నేనూ అంతే చూడగలిగాను. నీకేం చెప్పగలను ?' మృదువుగా అంది.

'అదేం ?'

'నువ్వు వస్తావనుకున్నాను. అందుకనే వెళ్ళాను. కొంత భాగం నీ కోసం వెతుకుతూ చూడలేదు. మిగిలిన భాగం నువ్వు రాలేదనే చిరాకుతో చూడలేదు.'

'నువ్వు మనుషుల్ని బాగా అర్థం చేసుకోగలవు.'


దీపా ళి
శుభ సమయ ములో
సిరిసంపదలనే ్యోతిని
దేదీప్యమా ముగా
వెలిగేలా చే ము!
సిరి సంపదలకు అక్షయపాత్ర
ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్
(స్థాపితం : 1908) రిజిస్టర్డ్ ఆఫీస్: మాండ్వి, బరోడా.
భారతదేశములో మరియు విదేశాలలో 300 పైగా బ్రాంచిలు కలవు.
shilpi BB 16/67 TEL

సుధకు కొంచెం రోషం వచ్చింది.

"నేను ఎంత బ్రతిమాలినా తంజావూరు రాలేని వాడివి, నేను అనుకున్నంత మాత్రాన సినిమా మానేస్తావని ఎలా అనుకోను?"

"ఆ సమయానికి నేను జ్వరంతో మంచంమీద ఉన్నాను. తంజావూరు ఎలా రాగలను? ఆ సంగతి చెప్తే నీ ప్రేమకు తట్టుకోవలసి వస్తుంది. చెప్పకపోతే, నీకు కోపం వస్తుంది. రెండింట్లో ఏది నయమా అని ఆలోచించాను. రెండోదే నయమని పించింది. అరె ఏమిటిది? ఏడుస్తున్నావా? ప్లీజ్ సుధా! కాసేపు ఇక్కడ నీతో కూర్చోవాలని వచ్చాను. నా ప్లాన్ పాడు చెయ్యకు. గమ్మున కళ్ళు తుడిచేసుకో!"

దుఃఖం ఆపుకోలేని సుధ మోకాళ్ళలో తల దూర్చేసుకుంది. బలవంతాన ఆ ముఖాన్ని పైకెత్తి రుమాలుతో కళ్ళు తుడిచాడు రఘు.

"నీ కసలు బుద్ధిలేదు-" ఇంకా కన్నీళ్ళాగకుండానే అంది సుధ.

"అవును. లేదు."

"ఎందుకు లేదూ?"

"నువ్వు ఏడుస్తూ చెపుతున్నావు గనుక —"

కన్నీటి చారికలు కట్టిన సుధ ముఖం చిరునవ్వు వికసించింది.

"బుద్ధున్న వాడివయితే, అలా చూస్తూంటావా? నా రెండు చెంపలూ వాయించెయ్యవూ?"

"ఓస్! అదా?"

రఘు చటుక్కున సుధను వాళ్ళోకి లాక్కుని రెండు బుగ్గలూ కొరికి "ఇప్పుడు బుద్ధొచ్చిందే?" అన్నాడు. సుధ తల అడ్డంగా తిప్పుతూ "లేదు" అంది.

"మళ్ళీ" అంటూ ముందుకు వంగబోయిన రఘు ముఖానికి చేతులు అడ్డం పెట్టి కిలకిల నవ్వుతూ అతని హృదయానికి హత్తుకు పోయింది సుధ.

"అబ్బ! ఇన్నాళ్ళబట్టీ నా మనసు పోటునాటి సముద్రంలా ఘోష పెడ్తూంది రఘూ! ఇప్పటికి హాయిగా ఉంది —"

"మళ్ళీ పోటు రాదని నమ్మకం ఏమిటి?"

"రావాలేదు. మళ్ళీ అటు వస్తుందిగా! తప్పకుండా వస్తుంది. వచ్చి తీరుతుంది."

తల ఎత్తి రఘు ముఖం చూడలేని సుధ అతని గుండెలలో తల దాచేసుకుంది.


**RAO BROTHERS** (Regd) GUNTUR-I.

B. A and B. com, Questions and Answers Books Ready for sale

| | | Rs. Ps. |
|---|---|---|
| 1. | MODERN EUROPE by S Sundaram | 4 00 |
| 2. | MONEY, BANKING, INTERNATIONAL TRADE & PUBLIC FINANCE by J Parabrahmam and - A. Venkateswarlu | 5 50 |
| 3. | ECONOMIC PROBLEMS OF INDIA by J. Parabrahmam and A. Venkateswarlu | 5 50 |
| 4. | GENERAL ECONOMICS by G. Subrahmanyam | 5 00 |
| 5. | THEORY and PRACTICE OF BANKING by J. Parabrahmam | 4 50 |
| 6. | RURAL and INDUSTRIAL ECONOMICS by J. Parabrahmam and A. Venkateswarlu | 5 50 |

| | | Rs. Ps. |
|---|---|---|
| 7. | PUBLIC ADMINISTRATION by A. Pullaiah | 4 50 |
| 8. | INDIAN HISTORY VOL I (Ancient India) - by V. T. Veeram Raju | 3 75 |
| 9. | INDIAN HISTORY VOL II (Medeival Period) by V. T. Veeram Raju | 3 00 |
| 10. | INDIAN HISTORY VOL III (Modern Period) by V. T. Veeram Raju | 3 00 |
| 11. | GENERAL EDUCATION by A. Pullaiah | 3 00 |
| 12. | BUSINESS ORGANISATION by G. Subrahmanyam | 5 00 |
| 13. | AUDITING by J. Parabrahmam and others. | 3 50 |